సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

క్షీరగిరి క్షేత్రంలో భక్తుల పూజలు

పాలకుర్తి, జనవరి 16 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం లోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయంలోని మహాశివుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. మారేడుదళాలు, విభూతి, కుంకుమ, పసుపు, పండ్లతో నైవేద్యం సమర్పించారు. పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. కొండదిగువన ఉన్న సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామి, ఆలయాల్లోని మొక్కులు చెల్లించారు. క్షీరగిరిక్షేత్రంలో కొలువుదీరిన చండికా అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు.

పాలకుర్తి సోమేశ్వరాలయంలో బారులుతీరిన భక్తులు

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

లింగాలఘనపురం, జనవరి 16 : మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బోయిని సంతోష్(26) సోమవారం సాయంత్రం తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. ఈ ఘటనలో అతడి చేతులు విరిగిపోయి కాళ్లకు, నడుముకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స కోసం దవాఖానలో చేర్చారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్లె వెంకటమల్లయ్య బాధితుడిని పరామర్శించారు. సంతోష్‌కు మెరుగైన వైద్యంతోపాటు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

బచ్చన్నపేట, జనవరి 16 : తేనెటీగల దాడిలో పలువురికి గాయాలైన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఇటికాలపల్లికి చెందిన బొడిగం చంద్రారెడ్డి, మహేశ్వరి, కొడవటూరుకు చెందిన మహేశ్, బోనకొల్లూరుకు చెందిన సందీప్‌కుమార్, బాలరాజు, బచ్చన్నపేటకు చెందిన మాడిశెట్టి రాజయ్య మంగళవారం జనగామ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా తేనేటీగలు దాడి చేయడంతో బాధితులను చికిత్స నిమిత్తం బచ్చన్నపేట దవాఖానకు తీసుకెళ్లారు. దవాఖానలో స్టాఫ్ నర్సు మాత్రమే ఉండగా, డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నరామన్‌చర్ల ఎంపీటీసీ గుర్రాల లలిత, స్థానికులు బొడిగం గోవర్ధన్‌రెడ్డి, బోడకుంటి మల్లయ్య, నర్సిరెడ్డి మాట్లాడుతూ దవాఖానలో డాక్టర్ లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు షిఫ్టులుగా విభజించి 8గంటలకు ఒక డాక్టర్ విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

జనగామ చౌరస్తా, జనవరి 16 : జనగామ పట్టణంలోని బతుకమ్మకుంట సమీపంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం సాయంత్రం వెల్లడించారు. పేకాట ఆడుతున్న వంశీధర్‌రెడ్డి, రమేశ్, బ్రహ్మయ్య, సంజీవరెడ్డిని అరెస్ట్, వారి వద్ద నుంచి రూ.51,630 నగదుతో పాటు నాలుగు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, VOJJALA MEENA KUMARI, D/o. Dinkar Rao, R/o. 13-4-15, PNo. 504, Gouri Apt., Mattewada, Warangal, TS. Changed My Name as AVUNOORI MEENA, W/o. Rathnakar Rao. NT-319337

★I, VYAMSANI SRINIVAS, R/o. 11-9-408, Rd.No. 25, O'City, Near LIC Sales and Training Office, Warangal-506 002, T.S. Changed My Name as VAMASANI SRINIVAS, S/o. Vyamsani Laxminarayana. NT-319337

CHANGE OF NAME

I, GORUKANTI SOMAKKA, W/o. GORUKANTI PRABHAKAR RAO (New Name), previously called G.SAMAKKA, W/o. GORUKANTI PRABHAKAR RAO (Old Name), and R/o. H.No. 1-7-183, Revenue Colony, Subedari, Hanamkonda Mandal, Hanumakonda Dist.- 506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

I, THATIPALLY MADHAVI, W/o. THATIPALLY GOPALA KRISHNA MURTHY (New Name), previously called BHUVANAGIRI MADHAVI, D/O. RAVINDRA GUPTA (Old Name), and R/o. H.No. 2-5-267 to 270/303, Flat No. 303, Srikrishna Enclave, Nakkalagutta, Beside: Narayana School, VTC Hanamkonda, Hanumakonda Dist.- 506001, T.S., India. and solemnly declare.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆలేటి ఎల్లవ్వకు బోనాలు

- ఎల్లమ్మగడ్డ తండా శివారులో వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఆలేటి ఎల్లవ్వ ఆలయ పరిసరాల్లో భక్త జనం

పాలకుర్తి రూరల్, జనవరి 16: గజ్జెల లాగులు.. శివసత్తుల పూనకాలు.. మహిళల నెత్తిన బోనాలు.. జానపదుల పాటలు.. ఢమరుక చప్పుళ్లతో ఆలేటి ఎల్లవ్వను కొలిచారు. మండలంలోని బమ్మెర శివారు ఎల్లమ్మ గడ్డ తండా భక్త జనంతో కిక్కిరిసి పోయింది. సంక్రాంతి పర్వదినం మరుసటి రోజు కనుమ సందర్భంగా మంగళవారం ఎల్లమ్మ గడ్డతండా శివారులోని ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పలు గ్రామాల నుంచి ఎడ్లబండ్లపై, వాహనాల్లో వచ్చారు. ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బమ్మెర, రాఘవపురం, గూడూరు, పాలకుర్తి, అయ్యంగారిపల్లి, ఈరవెన్ను, కోతులబాద్ గ్రామాలకు చెందిన మహిళలు భక్తులు బోనాలతో కాలి నడకన తరలివచ్చారు. బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వేర్వేరుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బోనాన్ని నెత్తిన పెట్టుకుని వచ్చారు. ఆలయ ఆవరణలోని మహిమగల తాటిచెట్టుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పసుపు, కుంకుమలు చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం లేని మహిళలు పూజలు చేసి వరం పట్టారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి

ఆలయం వద్ద గల తాటిచెట్టుకు పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు..

ఎల్లమ్మ గడ్డ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, బండి శ్రావణ్ కుమార్, కే శ్రావణ్‌కుమార్ పాటు 50 మంది పోలీసులు బందోబస్తు చేపట్టారు. డాక్టర్ దువ్వల లింగమూర్తి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి.. ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రజలు సుఖశాంతులతో ఉండి పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం ఆలేటి ఎల్లవ్వ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పండుగలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఆలేటి ఎల్లవ్వ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, వైఎస్ ఎంపీపీ దార శారద, మాచర్ల ఎల్లయ్య, సర్పంచ్ జలగం నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, గంగు కృష్ణమూర్తి, కొండ శ్రీను, రెడ్డిరాజుల ఎల్లప్ప, అనుముల మల్లారెడ్డి, జలగం కుమార్, మాడరాజు యాకయ్య, పెండోట వెంకటాచారి,బత్తిని మధన్, జోగు గోపీ, రంగినేని సత్యనారాయణ రావు, శివరాత్రి సుధాకర్, బత్తిని సురేశ్, ముస్కు కరుణాకర్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, అదనపు కలెక్టర్ సుహాసిని

తొలిరోజు లీగ్ మ్యాచ్‌లో తలపడుతున్న వరంగల్ వర్సెస్ మహబూబ్‌నగర్ జట్లు

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు షురూ

- ఉమ్మడి పది జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు
- తొలిరోజు 20 లీగ్ మ్యాచ్‌లు పూర్తి

జనగామ చౌరస్తా, జనవరి 16 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్-14 కబడ్డీ పోటీలు మంగళవారం జనగామలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో ప్రారంభమయ్యాయి. తొలిరోజు పోటీలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, అతిథులుగా అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జ్) సుహాసిని, డీఈవో కే రాము హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇదిలా ఉండగా కబడ్డీ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి 20 బాల బాలికల జట్లు హాజరయ్యాయి. ఒక్కో జిల్లా నుంచి 12 మంది బాలురు, 12 మంది బాలికలు, నలుగురు కోచ్‌ల చొప్పున మొత్తం 240 మంది క్రీడాకారులు, 40 మంది కోచ్‌లు హాజరయ్యారు. ఈ నెల 18వ తేదీ వరకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పోగుల నరేందర్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన బాలుర జట్టుకు ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు జార్ఖండ్‌లో, బాలికల జట్టుకు ఈ నెల 28 నుంచి 31 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో 'నేషనల్ మీట్' ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ తోట కూరి వెంకటేశ్వర్లు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ అబ్జర్వర్ రవికుమార్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, పీడీలు, పీఈటీలు, కబడ్డీ ప్లేయర్లు ఉపేందర్, సురేందర్ పాల్గొన్నారు.

కోడిపందెంలో పాల్గొన్న ప్రజలు

లక్ష్మక్కపల్లెలో కోడిపందేలు : పలువురిపై కేసు

కొడకండ్ల, జనవరి 16 : మండలంలోని లక్ష్మక్కపల్లెలో సోమవారం కోడి పందెలు నిర్వహించగా దీనికి బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసినటుల ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన పలువురు ఉపాధి కోసం లక్ష్మక్కపల్లికి వచ్చారు. ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్న వీరు సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం కోడి పందేలు నిర్వహించారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి'

వాలీబాల్ పోటీల విజేతలతో క్రీడల నిర్వాహకులు

రఘునాథపల్లి, జనవరి 16 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పోలీసు కానిస్టేబుల్స్ కొత్తపల్లి రాజేందర్, బిర్రు భాస్కర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు వ్యసనాలకు అలవాటు పడకుండా విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం విజేతల్లో ప్రథమ బహుమతిగా మెమెంటోతోపాటు రూ.1500, ద్వితీయ బహుమతికి రూ.వెయ్యి, తృతీయ బహుమతికి రూ.500 అందించారు. కార్యక్రమంలో కడారి శ్రీనివాస్, బిర్రు ప్రవీణ్‌కుమార్, సమ్మయ్య, బిర్రు శంకర్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

జనగామరూరల్, జనవరి 16 : నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతోపాటు ఉద్యోగాలు అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అల్టిమేట్ ఎనర్జీ రీసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన నిరుద్యోగులకు సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, డ్రోన్ తయారీ, అసెంబ్లీ టెక్నీషియన్ 5జీ, యాక్టివ్ నెట్‌వర్క్ ఇన్‌స్టాలేషన్‌లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తామని సంస్థ బాధ్యులు శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 16 నుంచి 25వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వివరాలకు 8712957902, 7093991843, 9908512387 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, జనవరి 16 : మండలంలోని బండనాగారానికి చెందిన పంబాల యాదగిరి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఇజ్జగిరి రాములు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, సత్తయ్య, నరేశ్, భాస్కర్, దశరథ, చంద్రశేఖర్, సత్తయ్య, బాలమల్లయ్య, పండరి, శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బండనాగారానికి చెందిన బీ యాదయ్య ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబ సభ్యులను శాలివాహన సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సత్తయ్య, మహేందర్, రాములు, నరేశ్, లక్ష్మయ్య, శ్రీనివాస్, నరేశ్, శేఖర్, బాలమల్లు, పాండరి, నర్సింహులు, దశరథ పాల్గొన్నారు.

'ఆలయ నిర్మాణానికి సహకరించాలి'

ఆలయం వద్ద మాట్లాడుతున్న రాజనర్సు

బచ్చన్నపేట, జనవరి 16 : మండలంలోని బండనాగారంలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటు అందించాలని ఆలయ కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు దాతల సహకారంతో ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. పనులు పూర్తి చేసి వచ్చే మార్చి 27, 28, 29 తేదీల్లో దుర్గామాత ఉత్సవాలు, ప్రతిష్ఠాపన పూజలు నిర్వహిస్తామన్నారు. 30బోనాలు, 31న గ్రామస్తులు వనభోజనాలకు వెళ్తారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి కవిత, ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, మాజీ సర్పంచులు కొప్పురపు శ్రీలతాశ్రీనివాస్‌రెడ్డి, చల్లా సుధాకర్‌రెడ్డి, చల్లా సురేందర్‌రెడ్డి, ఇజ్జగిరి రాములు, సత్తయ్య, శేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్, రాజిరెడ్డి, చక్రపాణి, జనార్దన్, రమేశ్‌రెడ్డి, ఆంజనేయులు, స్వామి పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా : మైసూరులోని హోటల్ వద్ద ముగ్గులు వేస్తున్న ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా : విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

జనగామలో ముగ్గులు వేస్తున్న మహిళలు,

బచ్చన్నపేటలో పతంగులు ఎగరేస్తున్న చిన్నారులు

అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

- జిల్లా వ్యాప్తంగా ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 16 : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబురాలు జిల్లావ్యాప్తంగా జరిగాయి. సోమవారం మకర సంక్రాంతిని పల్లెలు, పట్టణాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళల ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో 1800 మంది ఇళ్ల ముందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీటిలో 70 మంది విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వాసం రామ్మూర్తి మాట్లాడుతూ మన సంస్కృతీసంప్రదాయలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రచయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ ముగ్గులు వేయడం యోగా వంటిందని, మనలోని సృజనాత్మకతను వెలికితీస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్పో ర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు అక్కినపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య, కన్వీనర్ ఉబ్బని మల్లేశం, గౌరవ సలహాదారులు యంజాల ప్రభాకర్, ఖాజామొహినోద్దిన, కోశాధికారి గోలి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు యాకూబ్‌పాషా, సామల ఉపేందర్, దారం రాజు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్డీవో, నిర్వాహకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ..

స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లిలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా కోశాధికారి అయిత బుచ్చిబాబు, వాసవీ క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ తెల్లాకుల రామకృష్ణ, గౌరిశెట్టి సదాశివుడు, గోలి ప్రశాంత్, కొల్లూరి నిపుణ్‌కుమార్, నూక రమేశ్, పాలకుర్తి సోమశేఖర్, ఐత సంతోష్ పాల్గొన్నారు.

మైసూర్‌లో ఉపాధ్యాయుల సంక్రాంతి వేడుకలు..

జనగామ చౌరస్తా, జనవరి 16 : కర్ణాటక రాష్ట్రంలోని మైసూరులో జనగామ పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయ దంపతులు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సెలవుల్లో భాగంగా విహార యాత్రకు వెళ్లిన ఉపాధ్యాయ బృందం వారు బస చేసిన హోటల్ వద్ద సంక్రాంతి ఆకర్షణీయమైన రంగులతో ముగ్గులు వేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దంపతులు పాశికంటి యాదగిరి, శైలజ, మర్యాల రమేశ్, మంజుల, బుర్ర రమేశ్, లలిత, శివగారి కిరణ్ కుమార్, రజని, పొట్టబత్తిని భాస్కర్, శైలజ, సంతోశ్, సుజాత, అంబటి అంజయ్య, సుజాత, లక్ష్మణ్, రజని, తెరాల నవీన్, మాధవి, అజ్మీరా భీమా, సరిత పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు..

సంక్రాంతి పండుగ సందర్భంగా జనగామ పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, ఎనగందుల ఉప్పలయ్య, కోడం శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, వెంకటేశ్, వెంకటేశ్వర్లు, శ్రీను, సమ్మయ్య, యాదగిరి, చంద్రం, హరీశ్, నవీన్, శివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలు పెట్టి పిండి వంటలు తయారు చేశారు. బంధువుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది.

పాలకుర్తిలో..

పాలకుర్తి : సంక్రాంతి వేడుకలు పల్లెల్లో ఘనంగా జరిగాయి. ఊరూరా ఇళ్ల ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు, రేగుపండ్లు, నవధాన్యాలు పెట్టి పూజలు చేశారు. బమ్మెర శివారులో నిర్వహించిన ఆలేటి ఎల్లవ్వ జాతరకు మండల కేంద్రంలోని భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలో మహిళలు దీపాలు వెలిగించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

వల్మిడి ఆలయాన్ని దర్శించుకున్న ఎర్రబెల్లి..

పాలకుర్తి రూరల్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలు పెట్టి వేడుకలు నిర్వహించారు. ఆలయాలను దర్శించుకున్నారు. వల్మిడిలోని సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రబెల్లికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మరోవైపు వల్మిడిలో స్నేహ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎర్రబెల్లి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కటారి పాపారావు, కడుదుల కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ కత్తి సైదులు, ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణ, దేవస్థాన చైర్మన్ వీరమల్ల జైహింద్, దేవేందర్, గోపి పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి